June 08, 2018

**ది సికింద్రాబాద్ పట్టణ సహకార బ్యాంక్ లిమిటెడ్., హైదరాబాద్, తెలంగాణ పై**

**ఆర్బీఐ జరిమానా విధించింది**

సికింద్రాబాద్ పట్టణ సహకార బ్యాంక్ లిమిటెడ్., హైదరాబాద్, తెలంగాణ పై, భారతీయ రిజర్వు బ్యాంకు ₹ 2,50,000/- (రెండు లక్షల రూపాయలు మాత్రమే) జరిమానా విధించింది. ఆటోమేటెడ్ టెల్లర్ మెషిన్ (ATM) యొక్క సంస్థాపనపై / మార్గదర్శక సూత్రాలు, సవరించిన సూపర్వైజరీ యాక్షన్ ఫ్రేమ్వర్క్ (SAF), ఎక్స్పోజర్ నిబంధనలను, భారతీయ రిజర్వు బ్యాంకుకు తప్పు సమాచారం సమర్పించటం మరియు తనిఖీ సమయంలో సంబంధిత రికార్డులను సమర్పించకపోవటం వంటి సూచనలు/నిబంధనలు ఉల్లంఘించినందుకు, బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం, 1949 సెక్షన్ 46 (2) మరియు (4) సెక్షన్ 47A (1) (ఎ) మరియు (సి) ప్రకారం పై జరిమానా విధించడం జరిగింది.

భారతీయ రిజర్వు బ్యాంకు, బ్యాంకుకు జారీచేసిన షో- కాజ్ నోటీసుకు ప్రతిస్పందనగా బ్యాంక్ ఒక లిఖితపూర్వక సమాధానాన్ని సమర్పించింది. ఈ కేసులోని వాస్తవాలను, బ్యాంక్ ప్రత్యుత్తరం మరియు వ్యక్తిగత విచారణ లోని అంశాలను పరిశీలించిన తరువాత, ఈ విషయంపై, భారతీయ రిజర్వు బ్యాంకు మార్గదర్శకాలను పాటించడంలో బ్యాంకు ఉల్లంఘనలకు పాల్పడినట్లు నిర్ధారణకు వచ్చి జరిమానా విధించాలని నిర్ణయించడం జరిగింది.

**అజిత్ ప్రసాద్**

అసిస్టెంట్ మేనేజర్

**పత్రికా ప్రకటన: 2017-2018/3224**